వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 ఫిబ్రవరి 2024

## వేసవిలో మంచినీటి కొరత రాకుండా చూడాలి

### – అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**

రాయచోటి నియోజకవర్గంలో రానున్న వేసవి నేపథ్యంలో పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా మంచినీటటి సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తరచూ నీటి సమస్య వస్తున్నా పాతగొల్లపల్లి, పాత రాయచోటి ఏరియాలలో పలు నీటి పరఫరా బోర్లను పరిశీలించారు. ప్రజలకు నీటి పరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సమస్యపై ఫోన్ ద్వారా తెలిపిన యుద్ధప్రాతిపదిక పరిష్కరిస్తామని సూచించారు. ఎంతో వ్యయప్రయాసాలతో వెలిగల్లు నుండి పట్టణానికి వస్తున్న మంచి నీటిని వృథా చేయరాదని ప్రజలను కోరారు. అధికారులు చెడిపోయిన మంచినీటి బోర్లను మంచినీటి స్కీమ్‌లను పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఎఇ కృష్ణారెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున, పిట్టర్ రామకృష్ణ, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల విషయంలో మరింత జాగ్రత్తలు పాటించాలి

### – చోరీకి గురైన రూ.15లక్షలు విలువైన 21 టీవీఎస్ ఎక్స్‌ఎల్‌లు స్వాధీనం

**ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనాల విషయంలో ప్రజలకు మరింత జాగ్రత్తలతో వీల్ లాక్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ సూచించారు. స్థానిక 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో కొంత కాలంగా మాయమవుతున్న వాహనాలను ప్రత్యేక నేర పరిశోధన బృందం రికవరీ చేసినట్లు తెలిపారు. బైకులను బత్తల అంకయ్య నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. అన్నా క్యాంటీన్ మరియు ఇతర ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన టీవీఎస్ వాహనాలను తయారు చేసుకున్న డూప్లికేట్ కీలతో నిందితుడు చోరీ చేశాడని విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.15లక్షలు విలువైన 21 టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్, సీఐ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్

### – ఆనందోత్సాంలో మండిపల్లి అభిమానులు

**రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**



రాయచోటి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి కుమారుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఖరారు చేసినట్లు టిడిపి అధిష్టానం నుండి ఫోన్ ద్వారా సమాచారం వచ్చినట్లు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అనుచర వర్గానికి తెలియజేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాయచోటి పట్టణంలో మండిపల్లి భవన్‌కు భారీగా చేరుకొని బాణసంచాలు పేలుస్తూ సంబరాలు జరుపుకొన్నారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 2014లో జై సమైక్య ఆంధ్ర పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. ఆ తర్వాత వైఎస్ఆర్‌సి పార్టీలో కొనసాగుతూ 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అంతర్గత విభేదాలు కారణంగా వైసిపి నుండి బయటకు రావడం జరిగింది. ఆ తర్వాత పరోక్షంగా టిడిపిలో ఆయన ప్రస్థానంను ప్రారంభించారు. మదనపల్లె మినీ మహా నాడు కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ వచ్చారు. టికెట్ కోసం నలుగురు మధ్య తీవ్రంగా పోటీ ఉన్నప్పటికీ కొన్ని రోజులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అసెంబ్లీ అభ్యర్థి అనే జోరుగా ప్రచారం కూడా జరిగింది. అయితే సోమవారం టిడిపి పెద్దలు పార్టీ కార్యాలయం నుంచి మండిపల్లికి సమాచారం వచ్చిందని ఆయన అభిమానులు మండిపల్లి భవన్ వద్దకు చేరుకొని సంబరాలు జరుపుకొన్నారు.

## స్పందన అర్జీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### – జిల్లా కలెక్టర్ అభిషిక్ కిషోర్

**రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**



జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు మరలా రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసి ఫర్మన్‌అహ్మద్‌ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎస్డీసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం, అధికారులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెబుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. డివిజన్ స్థాయిలో, మండలాల్లో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా అందిన విజ్ఞప్తులలో కొన్ని.... రామాపురం మండలం సూర్యనారాయణపురంకు చెందిన జి. లక్ష్మీదేవి తన పేరుపై నమోదు అయిందని, దానిని సని చేయాలని అర్జీ సమర్పించారు. అలాగే పీలేరు మండలం వేపులబైలు గ్రామం కె. శకుంతలమ్మ జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంలో భాగంగా తనకు మంజూరైన ఇంటికి 10వేలు చెల్లించాంను. కానీ రుణ విముక్తికి కాలేదు. తనకు ఇంటి పట్టా ఇవ్వాలని, వీరబల్లి మండలం వంగిమళ్ల గ్రామ కస్బాలో పి. బాబాజాన్ తమకు 48 సెంట్లు భూమి ఉందని, దారి సమస్య ఉందని, విచారణ చేసి నడకదారి ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రాయచోటిలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి

## రూ. 100 కోట్ల నిధులు మంజూరు

**రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**



జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి మహర్దశ కలిగిందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ, పార్కుల నిర్మాణం, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణాలతో అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తున్న రాయచోటికి గుండెకాయ లాంటి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాం నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తూ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం జిఓ విడుదల చేయడం శుభదినం అన్నారు. రాయచోటి పట్టణ పరిధిలో కేటాయించిన 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 100 కోట్ల నిధులు మంజూరుకు ఈనెల 8న జిఓ విడుదల చేసిందన్నారు. త్వరలో పనులు ప్రారంభం అవుతా యని, భవిష్యత్తులో 50ఏళ్లకు తగ్గట్టుగా భవనాల నిర్మాణాలు ఉండేలా ఆలోచనలు చేయించడం జరిగిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్, 25 ఎకరాలలో ఎస్‌పి బంగ్లా, పోలీసు పరేడ్ గ్రౌండ్ నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు అవుతాయన్నారు. 15 ఎకరాలలో జిల్లా కోర్టు భవనాలకు స్థలం కేటాయింపు, రరూ. 190 కోట్ల నిధులతో పిజి కేంద్రం నిర్మాణానికి త్వరలో జిఓ వచ్చే అవకాశాలున్నాయన్నారు. 5 ఎకరాలలో కలెక్టర్ బంగ్లా నిర్మాణపు పనులు అత్యంత ఆధునీకరణగా, వేగంగా జరుగుతున్నాయని, రాబోవు ఇండిపెండెన్స్ డే లోగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నామని, కలెక్టర్ నివాసంలోనే నిర్వహించుకునేలా నిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రాయచోటి పట్టణంలో పెద్దమార్పు వస్తుం దన్నారు. మంచిని, అభివృద్ధిని చూసి ఓర్వలేక బాధతో దుష్ప్రచారాలు, అవాస్తవాలతో చెలరేగు తున్నారన్నారు. అటువంటి వారి మాటలను ఏ ఒక్క శాతం కూడా తాను పరిగణలోకి తీసుకోనన్నారు. కర్తవ్యదీక్షతో పని చేసుకుంటూ ముందుకు వెళ్తా నన్నారు. వంద కోట్ల జిఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపి మిధున్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి ధనుంజయరెడ్డికి శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

### – ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం






**రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :**

విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పదం పెంపొందించుకోవాలని వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందని ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి డైట్ విద్యా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మానక్ ప్రాజెక్టుల ప్రదర్శన ప్రారంభం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. జ్యోతిప్రజ్వలనతో ఈ సైన్స్ పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాటివున్న సృజనాత్మకతకు సానపెట్టే విధంగా ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించటం అలవాటు చేసుకోవాలని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చునన్నారు. అనంతరం డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ గురువుల పైనే విద్యార్థుల భవిష్యత్ ఆధార పడి ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా నుండి 245 ప్రాజెక్టుల ప్రదర్శనకు వచ్చాయన్నారు. వీటిని పరిశీలించడానికి ఢిల్లీలోని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నుండి ప్రతినిధులు స్వరాజ్, ఫరీదా, శుభ్రత్‌కుమార్ రావడం జరిగిందన్నారు. వారు వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను డిప్యూటీ డిఇఓ, ఇతర విద్యాశాఖాధికారులు పరిశీలించారు. ప్రాజెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ఏఎంఓ రామకృష్ణ, ఎంఇఓ బాలాజీ నాయక్, జిసిడిఓ రాధ, ఎఎల్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా అసిస్టెంట్ సైన్స్ ఆఫీసర్ రామచంద్ర, ఆఫ్కాస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో

## ఎంతో అభివృద్ధి సాధించాం

### ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

**మైదుకూరు పిబ్రవరి 12,ప్రభాత వార్త**




ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత మైదుకూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే ..మరో వైపు అభివృద్ధి పనులకు నిదులు మంజూరు చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు.అన్నలూరు పంచాయతీలోని చౌటపల్లిలో 6లక్షలు ఖర్చు పెట్టి నిర్మించిన ఆర్వో వాటరు ప్లాంటును నిర్మించి ప్రారంభించామన్నారు. అక్కడే ఉన్న మసీదుకు 6లక్షల 75వేల రూపాయల వ్యయంతో కాంపౌండు గోడ నిర్మించి ప్రారంభించామన్నారు. అనంతరం అన్నలూరులో కొత్తగా నిర్మించిన ఆర్బీకేను ప్రారంభించారు. 4కోట్ల 50లక్షల రూపాయలతో అన్నలూరు నుండి ఖాజీపేట మండలం సన్నపల్లె వరకు నిర్మించబోయె రోడ్డుకు భూమి పూజ చేశా మన్నారు. మునిసిపాలిటీ పరిధిలో 12 కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు వేశామన్నారు. ఈ రోజు రైతులు పండించిన జొన్నపంటకు గిట్టుబాటు దర లేకుంటే ప్రభుత్వమే ఆ పంటకు గిట్టుబాటు దరకు కొంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి,మార్కెట్ యార్డు ఛైర్మెన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, అన్నలూరు సర్పంచు శ్రీనివాసులరెడ్డి,ఎంపీటీసి గంగమ్మ,మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి, ఎంపిపి జాన్సన్,వైస్ ఎంపిపి ఉటుకూరు రఘురామిరెడ్డి, జడ్పీటీసి ఎవి.సుబ్బారెడ్డి,వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ మదీన దస్తగిరి సర్పంచులు కార్యకర్తలు, నాయకులు అదికారులు పాల్గొన్నారు.

## జగన్ ఆదేశాలే శిరోధార్యం

### వైసిపి రాజ్యసభ అభ్యర్థి రఘునాథరెడ్డి

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



రాష్ట్ర,పార్టీ అవసరాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పని చేస్తానని వైసిసి రాజ్యసభ అభ్యర్థి మేడా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి బి-ఫారం అందుకున్న తరువాత తన అన్న మేడా మల్లికార్జునరెడ్డి, టిటిడి ఛర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డితో కలిసి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలకు తాను కొత్తకాదనీ, గత 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని చెప్పారు. గతంలోనూ మంచి అవకాశాలు వచ్చినా వదులుకున్నానని తెలిపారు. తన అన్న మేడా మల్లికార్జునరెడ్డి పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నారనీ, తమ కుటుంబమంతా రాజకీయాల్లో క్రియా శీలకంగా పని చేశామని చెప్పారు. ఈ ఎన్నికల్లో మేడా మల్లికార్జునరెడ్డికి టికెట్ ఇవ్వకపోయినా పార్టీఅభ్యర్థిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను తీసుకుని పని చేస్తామన్నారు. గత ఎన్నికల్లో తమ గెలుపునకు అమర్‌నాథ్‌రెడ్డి కృషి చేశారనీ, ఈ ఎన్నికల్లో తామూ అమర్‌నాథ్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. తనను రాజ్యసభకు ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సోషియల్ మీడియాతోనే భారీగా సైబర్ నేరాలు

### అప్రమత్తంగా లేకుంటే పూడ్చలేని నష్టం ... అన్నమయ్య ఎస్‌పి బి. క్రిష్ణారావు




**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

సోషియల్‌మీడియాలో జరిగే సైబర్ నేరాలు జరుగుతన్నాయనీ, వీటిపట్ల అప్రమత్తంగా లేకుం టే పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని అన్నమయ్య జిల్లా ఎస్‌పి బి. క్రిష్ణారావు అన్నారు. సోమ వారం ఆయన స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా పోలీసు అధికారులకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సోషియల్ మీడియా, సైబర్ క్రైం, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎటిఎం, వాట్సాప్, ఫేస్‌బుక, ఇన్‌స్టా గ్రామ్ ద్వారా సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రజలపై దృషి సారించి నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సోషియల్ మీడియాలో వచ్చే వాటిని డౌన్‌లోడ్ చేయడం మంచిది కాదన్నారు. ప్రధానంగా లింకులను టచ్ చేయకూడదని చెప్పారు. ఫోన్లతో పాటు సిసి కెమెరాలు కూడా హ్యాకింగ్ అవుతున్నాయని తెలిపారు. పోలీసు అధికారులు సైబర్ నేరాలపై మరింత అవగాహన పెంచుకుని ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సంసిద్ధంగా ఉండకపోతే పోలీసు అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ముంబాయి ఐఐటి నిపుణుడు డాక్టర్ వివేకానంద్ ప్రొజెక్టర్ ద్వారా పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లా డుతూ పోలీసులు సైబర్ నేరాలు అరికట్టాలంటే ముందుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచు కోవాలని చెప్పారు. వివిధ సైబర్ నేరాలు అరికట్టేందుకు అప్లికేషన్లు ఉన్నాయనీ, వాటిపై పట్టు అవసరమని చెప్పారు. రోజుకో సైబర్ క్రైం వివిధ పద్ధతుల్లో జరుగుతున్నాయనీ, వాటిని అరికట్టా లంటే పోలీసు అధికారులకు ముందస్తు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, వైస్‌ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి క్రిష్ణారావును అన్నమాచార్య కళాశాల యాజమాన్యం జ్ఞాపికతో సన్మానించింది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

### – రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తులసిరెడ్డి

**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని కడప పార్ల మెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు వెల్లడించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని వారి తప్పులను ఎత్తిచూపుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో నాయకులను బూతు లెవెల్ కార్యకర్తలను సమన్వయ పరుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, రాష్ట్ర అధికార ప్రతినిధి విజయజ్యోతి, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ సుబ్రమణ్యం శర్మ, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పూల నజీర్, శ్యామలమ్మ, మధురెడ్డి, పాలగిరి శివ, కదిరి ప్రసాద్ గౌడ్, ఆరీఫుల్లా, నరసింహారెడ్డి, ఉత్తన్న, కృష్ణారెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, పుష్పరాజు, నాగూర్, ఏసయ్య, రాజేష్, జిలానీబాషా, రామాంజనేయులు, రషీద్, శ్రీకాంత్, శివ, చిన్నపరెడ్డి, అచ్యుత రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి



జమ్మలమడుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని జమ్మల మడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని సంజామల మోటు వద్ద అశేష జనవాహిని మధ్య నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీ ప్రభుత్వం గెలవాలని అప్పుడే మరింత అభివృద్ధి సంక్షేమం జరుగు తుందన్నారు. సీఎం జగన్ పాలన దేశంలోనే ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యు లు పాలూరు నరసింహులు, వైస్‌ఛైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ పొచ్చిరెడ్డి రమణారెడ్డి, వైసీపీ నాయకులు కుళాయప్ప, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జగమంతా శివమయం



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఈ జగమంతా శివమయమని శివుడి అజ్ఞలేనిది చీమైనా కుట్టదనే నానుడికి అనుగుణంగా శివతత్వం అంర్లీనంగా భక్తులతో నిండుకున్న దని పాదయాత్రలో కోఆర్డినేటర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన లోక కల్యాణం కోసం కడప నుంచి కొయంబత్తూరుకు పాద యాత్ర చేపట్టి మాట్లాడారు. శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం నుంచి తమిళనాడు రాష్ట్ర తిరుమన్నామలై మీదుగా కోయంబత్తూరులో వెలసిన ఆదియోగి శివాలయం వరకు శివమాల దరించిన భక్తులు పాదయాత్ర చేపట్టారు. సద్గురు ఇచ్చిన పిలుపు మేరకు శివభక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శివయాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో శివభక్తులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

– బీసీ సంక్షేమ సంఘం నాయకులు లింగమూర్తి, రామాంజనేయులు



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

చట్ట సభల్లో ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించి బీసీ కుల జన గణనను కేంద్రమే చేపటా లని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, పార్ల మెంటు విభాగం అధ్యక్షులు రామాంజ నేయులు, వర్కింగ్ ప్రెసి డెంట్ గోవింద నాగరాజులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈనెల 18న ప్రొద్దుటూరులో జరగనున్న బీసీల ఆత్మగౌరవ సభను జయ ప్రదం చేయాలని సూచించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిలాల ఉపాధ్య క్షుడుగా పెద్ద ఓబులేసు, నగర ఉపాధ్యక్షులుగా అజంతా ఆర్ట్స్ ఆర్.హుసేన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి త్రివిక్రం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నటరాజ్, సుంకేసుల ఖాదర్‌బాషా, మునిరత్న గౌడ్, పస్తం అంజి తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ 285వ జయంతి

ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా


కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కడప నగరంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ రాథోడ్ ఆధ్వ ర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహ రాజ్ 285వ జయంతి ఉత్సవాల పోస్టరును డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు సేవాలాల్ మహరాజ్ వెలసిన అనంతపురం జిల్లా గుత్తి దగ్గర ఈ దేవాలయం వెలసి ఉంది. ఈనెల 15వ తేదీన మహరాజ్ జయంతి జరుపుకొని ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలలో ఉన్న లక్షల మంది బంజారాలు పాల్గొని 13, 14, 15 తేదీల్లో ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆట పాటలతో బంజారా సాంస్కృతిక, సాంప్రదాయాలను పాటిస్తూ గడుపుతారన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి మరియు వైసీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.ఐ.శివానాయక్‌లు మాట్లాడుతూ కడప జిల్లాలో ఉన్న అన్ని తండాల బంజా రాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి వైఎస్‌ఆర్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.ఐ.శివానాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య, రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బుగ్గవంకపై రెండు వంతెలను నిర్మిస్తామన్న హామీ ఏమైంది..

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



బుగ్గవంకపై నిర్మిస్తామన్న రెండు వంతెనల హామీ ఏమైందని మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా కడప నగరపాలక సంస్థ పాలక పక్షాన్ని ప్రశ్నించారు. 2.5 వేల కోట్ల నిధులు ఉన్నప్పటికీ రవీంద్రనగర్‌లోని లా కాలేజీ, గుర్రాలగడ్డ దగ్గర బుగ్గవంకపై రెండు వంతెనలు నిర్మించలేదన్నారు. అక్కడి నివాసస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధను వ్యక్తం చేశారు. సోమవారం కడప నగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 5 సంవత్స రాలు కాలయాపన చేశారన్నారు. తీరా ఎన్నికలు వచ్చాక ఇప్పుడు రెండు బ్రిడ్జీలు నిర్మిస్తామని వైకాపా నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని దుయ్య బట్టారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# కాంట్రాక్టు నర్సుల సర్వీసులు రెగ్యులర్ చేయాలి

– రాష్ట్ర నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ ఆవేదన



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

వైద్యశాఖలో అతి ముఖ్యమైన విభాగమైన నర్సింగ్ విభాగం పట్ల ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టు నర్సుల సర్వీసులను రెగ్యు లర్ చేయకుండా తీవ్ర ఇబ్బం దులకు గురి చేయడం ఏ మాత్రం సమంజసం కాదని రాష్ట్ర వర్సెస్ స్ట్రగుల్ కమిటీ కోఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరంలోని వైఎస్‌ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నర్సింగ్ అధికారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11500 మంది స్టాఫ్ నర్సులు గత 14 సంవత్సరాలుగా తమ సేవలు అందిస్తున్నా వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి సంసిద్ధంగా ఉండాలి

డివిజన్ స్థాయి అధికారులంతా స్పందనకు రాజంపేటకు రావల్సిందే

నూతన ఆర్‌డిఓ టి. మోహన్‌రావు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి మం డలస్థాయి అధికారుల వైఖరి స్పష్ట ం గా ఉండాలనీ రాజంపే ఆర్‌డిఓ స్పష్టం చేశారు. ప్రజలను కార్యాల యాల చుట్టు తిప్పుకునే సాంప్ర దాయం మానుకోవాలని, ఖచ్చి తంగా సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సోమ వారం ఆయన తన కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో అధికారులకు తప్పక పాల్గొనాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రఘునాథరెడ్డికి ముందస్తు శుభాకాంక్షల వెల్లువ



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

వైసిపి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మేడా రఘునాథ రెడ్డికి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో నామినేషన్ అనంతరం నియోజకవర్గంలోని రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవడం మండలాలకు చెందిన నాయకులు రఘు నాథరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మేడా మల్లికార్జునరెడ్డి కాబోయే ఎంపీ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛర్మన్ పి.సి. యోగీశ్వర్‌రెడ్డి, ఎపి ఐఐసి రా ష్ట్ర డైరెక్టర్ తంబెల వేణుగోపాల్‌రెడ్డి, హౌసింగ్ రా ష్ట్ర డైరెక్టర్ ఇరగ ం వెంకట సుబ్బారెడ్డి, పాల్గొన్నారు. నందలూరు మండలాధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి రఘు నాథరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## అత్యధిక మెజార్టీ కోసం పని చేయాలి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా ఇప్పటి నుంచే మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పక్కా ప్రణాళి కతో పని చేయాలని జడ్‌పి ఛైర్మన్, వైసిపి అభ్యర్తి ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి కోరారు. సోమవారం ఆకేపాటి ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సి లర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్ని కల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకున్నామనీ, రాబోయే ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తితో పని చేయాలని తెలిపారు. వార్డుల వారీగా పక్కా సమచారాన్ని సిద్ధం చేసు కోవా లని చెప్పారు. పార్టీ శ్రేణులకు ఎపుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం సమిష్టిగా పని చేస్తే మెజార్టీ తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం

13న ప్రొద్దుటూరులో బహిరంగ సభ

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేష్ జమాఅతె ఇస్లాహి హింద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే ఉద్యమంలో భాగంగా ప్రొద్దుటూరు భారత్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 13వ తేదిన(నేడు) మంగళవారం ప్రొద్దుటూరు జమాఅతె ఇస్లామి హింద్ శాఖ ఆధ్వర్యంలో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేష్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 18వరకు నిర్వహిస్తున్న మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం ఉత్తమ సమాజాన్ని నిర్మాద్దాం అనేక ఉద్యమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగం గా జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమాఅతె ఇస్లామి హింద్ జాతీయ ఉపాధ్యక్షులు మౌలాన వలియుల్లాహ్ సయ్యది, ఫలాహి జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ హాజరు కాను న్నారని తెలిపారు. కావున ప్రొద్దుటూరు పురప్రజలు కులమతాలకు అతీతంగా ఈ సభకు హాజరై జభను విజయవంతం చేయాలని కోరారు. స్త్రీల కొరకు ప్రత్యేక ఏర్పాటు కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జమాఅతే ఇస్లామిహింద్ అధ్యక్షులు షఫీవుల్లాహ్, మీడియా కార్యదర్శి షరీఫ్, సభ్యులు మహబుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రామునికి ఎమ్మెల్యే టికెట్ రావడంతో చిన్నమండెంలో అంబరాన్నంటిన సంబరాలు

చిన్నమండెం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):



రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ యువ నాయ కుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి టీడీపీ రాయచోటి టికెట్ రావడంతో చిన్నమండెంలో సంబరాలు అంబరా న్నంటాయి. ఈ సందర్భంగా సోమ వారం సాయంత్రం మండల కేంద్రంలోని బస్టాండు, పీర్లమకాన్‌లో ప్రజలు బాణ సంచాలు కాల్చి సంబ రాలు చేసుకున్నారు. కాబోయే ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. తెలుగు దేశం పార్టీకి జై.. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వందలాది మంది టీడీపీ శ్రేణులు, రాంప్రసాద్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# రాజంపేటలో భారీగా జనసేనలో చేరికలు

విస్తృతంగా శ్రీనివాసరాజు ప్రచారం

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



రాజంపేట నియోజకవర్గంలో జనసేనపార్టీ టికెట్ ఆశిస్తున్న శ్రీని వాసరాజు దూకుడు పెంచారు. సోమవారం రాజంపేట, నంద లూరు మండలాల్లో పెద్ద ఎత్తున యువకులు, జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువాతో వారిని శ్రీనివాసరాజు ఆహ్వానించారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరామని తెలిపారు. జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొగురు పేట, చింతలకోన, నూతిపల్లె, యాకిరిపల్లె గ్రామాల్లో జనసేన నేతలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రాజంపేట పట్టణంలో ఉస్మాన్‌నగర్, హరిశ్చంద్ర నగర్, ఈడిపాలెంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నందలూరు మండ లంలో నూకినేనిపల్లె, బలిజపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నందలూరు మాజీ జడ్‌పిటిసి శివరామరాజు, పర్టీ నాయకులు రాజేష్‌కుమార్, హరి, సిద్ధూ, మోహన్, శ్రీహరి, వంశీ, కార్తీక్, ఆకుల చలపతి, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, భారతాల ప్రసాద్ పాల్గొన్నారు.

# 18న బీసీల గొప్ప ఆత్మగౌరవ సభ

బీసీలంతా సంఘటితమై తరలిరావాలని నాయకుల పిలుపు




ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ప్రొద్దుటూరులో ఎమ్మెల్యేగా బీసీలు ఎందుకు కాకూడదు అన్న నినాదంతో బీసీలు సంఘటితంగా ఏకమై ఈనెల 18న నిర్వహించే బీసీల ఆత్మగౌరవ సభకు బీసీలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీల ఐక్యవేదిక నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రొద్దుటూరులో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేలుగా రాజ్యాధికారం పొందుతున్నారన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో అత్యధిక శాతం జనాభా గల బీసీలు రాజ్యాధికారం కోసం పలుమార్లు గొంతెత్తిన ఏ రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని కేటాయించలేదన్నారు. అత్యధిక జనాభా గల బీసీల హక్కులు పరిష్కరించబడాలంటే తప్పనిసరిగా బీసీలకు రాజ్యాధికారం అవసరముందన్నారు. రాజకీయ పార్టీ బీసీల ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నాయి తప్ప బీసీలకు వరగబెట్టిందేమి లేదన్నారు. ఏ పార్టీ అయిన చట్ట సభలలో బీసీలకు అవకాశం ఇస్తేనే బీసీల పరిపాలన దక్షత తెలుస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో జరుగుతున్న సంఘటనల నేప థ్యంలో బీసీలలో ఐక్యత పెరిగిందన్నారు. ఈ క్రమంలో 23బీసీ కుల సం ఘా లు ఒకే తాటిపై రావడం అభినందనీయం అన్నారు. ప్రొద్దుటూరులో ఎందు కు బీసీలు ఎమ్మెల్యేగా కాకూడదన్న నినాదంతో బీసీ డిక్లరేషన్ ప్రకటిం చేందుకు బీసీల ఆత్మగౌరవ సభ ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీ అయి న బీసీలకు ప్రాధాన్యత కల్పించి రాజ్యాధికారంలో భగాస్వాములను చేయా ల్సి న అవసరం ఉందన్నారు. ఒకవేళ అలా జరగకపోతే బీసీలంతా సంఘ టితమై తమ సత్తా చాటుతామని తెలిపారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే కావాలని బీసీల చిరకాల వాంఛగా మిగిలిపోయింది అన్నారు. బీసీలకు రక్షణ వారి ఆస్తులకు సం రక్షణ ఉండాలంటే అధికార బదలాయింపు జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఆ దిశగా బీసీలంతా ఏకమై చుట్టుప్రక్కల జిల్లాల నుండి కాకుండా కడప జిల్లా వ్యాప్తంగా బీసీలంతా సంఘటితంగా కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో బీసీ నాయకులు బొర్రా రామంజనేయులు, చెన్నాసరళదేవి, గొర్రె శ్రీని వాసులు, మార్కండేయ, బడబాగ్ని వెంకటరమణ, రాజు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన నలుగురికి అనారోగ్య నిమిత్తం వైద్య ఖర్చులకై సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 3లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రొద్దుటూరులోని తన కార్యా ల యంలో లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రమేష్‌యాదవ్ మాట్లా డుతూ సీఎంఆర్‌ఎఫ్ పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తెలిపారు. మానవతా హృదయంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని కొనిఆడారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మండలాభివృద్ధి అధికారిగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరణ

ముద్దనూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



రానున్న సాధారణ ఎన్నికలలో అధికారుల బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులను బదిలీ చేస్తున్న తరుణంలో సోమవారం మండల అభివృద్ధి అధికారిగా చంద్ర మౌళి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ రెడ్డి జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా చాగలమర్రి ఎంపీడీఓగా బదిలీపై వెల్లినట్లు పేర్కొన్నారు. బద్వేల్ మండలం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ బదిలీ పై ఉన్నతాధికారులు ముద్దనూరు ఎంపీడీఓగా నియ మించినట్లు వివరించారు. మండల ప్రజలకు ఏ సమస్యలున్న ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలన్నారు.

## ముద్దనూరు తహసీల్దార్‌గా సువర్ణదేవి

ముద్దనూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ముద్దనూరు తహసీల్దార్‌గా సువర్ణదేవి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ బదిలీ నిమిత్తం బ్రహ్మం గారి మఠంకు వెళ్లారు. జమ్మల మడుగు ఆర్డీవో కార్యాలయంలో కేఆర్సి తహసీ ల్దార్‌గా విధులు నిర్వ హిస్తున్న సువర్ణదేవి బదిలీ నిమిత్తం వచ్చినట్లు తెలిపారు.

# బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మోనికారెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డు బుర్రసాధు మఠం ప్రాంతంలో సోమవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ జీ.వి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోని కా రెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో 40వ వార్డ్ పల్లా లక్ష్మిదేవి, సాయి రాం, బాష, 41వ వార్డు శూలం శివప్రసాద్, ఇట్టే సునీల్‌కుమార్, సుబ్బు, ఇట్టే చౌడమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మి నారాయణమ్మ, లక్ష్మి దేవి, భోగాల చంద్రశేఖర్‌రెడ్డి, 14వ వార్డ్ ఇంచార్జ్ మస్తాన్(గోలే), హోటల్ మధు, ముద్దిరెడ్డిరాము, గంగాధర్, పట్నం మాబాష, గగ్గుటూరు గౌస్ మొహిద్దీన్, తాటి శ్రీను, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, 34వ వార్డు ఇంచార్జీ గోదెన రాఘ వ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెస్తవేముల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మైలవరం మండలం బెస్త వేముల గ్రామంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేని ఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచా రన్నారు. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ల పైబడిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18వేలు తల్లికి వందనం పేరుతో, పిల్లలను స్కూలుకు పంపే చిన్నారులకు ఎంత మంది ఉంటే అందరికీ రూ.15వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇలా ఆయన ప్రవేశ ెపెట్టిన అన్ని పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొం డయ్య, ఉమాదేవి, వెంకటలక్ష్మమ్మ, ఆదిలక్ష్మి, సరస్వతి రాణి, నాగయ్య, దేవేం ద్ర, సుబ్బయ్య, మురళీ, సంజీవ, సుబ్రమణ్యం, సుబ్బరాయుడు, మనీష్, రాహుల్, గురువయ్య, పెద్దిరాజు, సుమన్, కేశవ, చిన్నప్ప, శేఖర్, డానియేల్, చెన్నకేశవ, వెంకటేష్, శివరాంరెడ్డి, రంగస్వామిరెడ్డి, ఉరివి రెడ్డి, హరీష్, సంజీవరాయుడు, అబ్దుల్, భాస్కర్, నారాయణరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, గంగ య్య, నరసింహ, రామ సుబ్బారెడ్డి, జగదీష్, రవీంద్ర, కృష్ణ కుమార్, మహ మ్మద్ హుసేన్, సుదర్శన్ రెడ్డి, చన్‌రాయుడు, రామచంద్రుడు, రవి, సుందర్, పుల్లయ్య, రాజన్న, వెంక టేష్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన నారాయణరెడ్డి

రాజుపాళెం, ఫిబ్రవరి12, ప్రభాతవార్త



మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో సోమవారం ప్రభుత్వం తరుపున సివిల్ సప్లై వారు, వ్యవసాయశాఖ వారి ఆద్వర్యంలో జొన్నల కొను గోలు కేంద్రంను మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు రైతులు పండించిన జొన్నలను వారి ఇష్టారాజ్యంగా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు, మా జగనన్న ప్రభు త్వం సివిల్‌సప్లై ద్వారా వ్యవసాయశాఖ ఆద్వర్యంలో రైతుభరోసా కేంద్రం పరిధిలో రైతులకు మద్దతు ధర కల్పించుతూ జొన్నలు క్వింటాళ్ళకు రూ.3180 లకు కొనుగోలు చేస్తున్నందున జొన్నపంట సాగుచేసిన ప్రతి రైతు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రవేటు మార్కెట్‌లో చాలా తక్కువ ధర రైతులకు ఇస్తున్నారు దీంతో ఒక క్వింటాళ్ళకు దాదాపు ఒకవెయ్యి రూపాయలు నష్టం కల్గుంతుందని రైతు భరోసా కేంద్రాలలలో అమ్ముకొని లాభాలు పొందాలని తెలిపారు. ఏఓ శివరామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప ంట నమోదు చేసుకొన్న రైతు ఒక ఎకరాకు 18 క్వింటాళ్ళు జొన్నలు అమ్ము కోవచ్చుని, ఇలా 15 ఎకరాల పంటను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతంరెడ్డి,మాజీ సర్పంచ్ చినబాబు,సివిల్‌సప్లై టెక్నికల్ అధికారి మణికంఠ,సచివాలయ వ్యసాయశాఖ అసిస్టంట్ గణేష్ పాల్గొన్నారు.

# మండల సర్వేయరుపై చర్యలు తీసుకోవాలి

– రాష్ట్ర దళిత నాయకులు జయరాజ్

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలంలో ముడుపులు పుట్టినది సర్వే కొల తలు చేపట్టి మండల సర్వేయరుపై తక్షణమే మండల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దళిత నాయకులు సీపీఐ నాయకులు డిమాండ్ చేస్తూ ఇన్‌ఛార్జి తహసీ ల్దారు పీర్ మున్నీకి వినతిపత్రం అందజేశారు. ఆమె పేదలకు భూములు కొలవాలంటే నిరాకరిస్తోందని అదే డబ్బులు, ధనవంతులకు పిలిచిన వెంటనే సర్వే చేసేసం దుకు వెళ్తోందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో దళిత నాయకులు, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## పల్లె ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడతాం..

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

గావ్ ఛలో అభియాన్ పేరుతో దేశంలో ఉన్న 7.5లక్షల పల్లెల్లో ఏపీలో ఉన్న 21 వేల గ్రామాల్లో కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పల్లె మా బీజేపీ నాయకులు పర్య టిస్తున్నారని బీజేపీ కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు లక్ష్మీ నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమ వారం కడప పార్లమెంటు కార్యాల యంలో పాత్రికేయుల సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పల్లెకు పోదాంలోభాగంగా పల్లెల్లోని కుటుంబాలను కలిసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి దేశ వ్యాప్తం గా జరుగుతున్న అభివృద్ధి గురించి గ్రామస్థులకు వివరిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర పథకాలను తమ పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకొంటోందని విమర్శించారు.

**పాసుపోర్టు పోయినది**

కొట్టాల జుబేర్ అహమ్మద్ తండ్రి కొట్టాల జక్రియ డోర్.నెం. 5/346-9, రెండవ వీధి, శివసాయికాలనీ, ప్రొద్దుటూరు టౌన్, (మం) వైఎస్ఆర్ కడప జిల్లా. గతంలో 2006లో ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్టు 17-09-2016కు గడువు ముగిసినది. పాస్ పోర్టు నెం. ఎఫ్ 9919888 గల పాస్‌పోర్టు కెవిఆర్ కాలనీ నుండి శివసాయి కాలనీకి ఇల్లు మారుతుండగా పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపగలరు.

**పాసుపోర్టు పోయినది**

కొట్టాల జక్రియ తండ్రి కొట్టాల ఖాజా హుసేన్ (లేట్) డోర్.నెం. 5/346-9, రెండవ వీధి, శివసాయికాలనీ, ప్రొద్దుటూరు టౌన్, (మం) వైఎస్ఆర్ కడప జిల్లా. గతంలో 19-10-2011లో ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్టు 18-10-2021కు గడువు ముగిసి నది. పాస్‌పోర్టు నెం. జె 8973007 గల పాస్‌పోర్టు కెవిఆర్ కాలనీ నుండి శివసాయి కాలనీకి ఇల్లు మారుతుండగా పోయినది. దొరి కిన వారు పైఅడ్రస్‌కు తెలుపగలరు.

**డాక్యుమెంట్ పోయినది**

రూపరాజు మధుసూదన్‌రావు, తండ్రి ఆర్.వి. కొండయ్య, డోర్.నెం. 10-1-436, సురేంద్ర నగర్, బద్వేల్, కడప జిల్లా. ఏపీ. మా ఇంటి రిజిష్టర్ డాక్యుమెంట్ నెం. 1720/2004 28-10-2004 మా ఇంటి నుండి బద్వేలు నాలుగు రోడ్ల కూడలి వద్దకు వెళ్తుండగా డాక్యు మెంట్ పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపగలరు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ఎంపీడీవో ఆగ్రహం



కలికిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ఇటీవల ఎంపీడీవోగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రామకృష్ణ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తేగడ పంచాయతీ, కొట్టాలకు చెందిన ఓ దివ్యాంగుడు తమ భూమిలో నాటుకున్న గడ్డికి ఉపాధి హామీ పథకంలో మ్యాపింగ్ చేసుకునేందుకు ఎంపీడీవో కార్యాలయానికి ఫీల్డ్ అసిస్టెంట్ కోసం వచ్చి నిరీక్షిస్తున్నాడు. ఈ విషయాన్ని గ్రహించిన ఎంపీడీవో దివ్యాంగుడితో మాట్లాడాడు. ఫీల్డ్ అసిస్టెంట్ కోసం వచ్చానని దివ్యాంగుడు ఎంపీడీవోకు తెలిపాడు. దివ్యాంగుడు ఎంపీడీవో కార్యాలయంలోని 2వ అంతస్తులో ఉన్న ఉపాధి కార్యాలయానికి రావడం చూసి మరింత ఆగ్రహం వ్యక్తం చేశాడు. అసలే దివ్యాంగుడు ఇలా ఇబ్బందులు పడడం ఏమిటని ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీవో సుజాతను ఆదేశించారు. పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీలలో స్థానిక సర్పంచుల కన్నా పలుకుబడులు చూపిస్తున్నారని తమ చేతిలో పనులున్నాయని ఇటు రైతులు, అటు కూలీలను సైతం ఫీల్డ్ అసిస్టెంట్లు ఇబ్బందులకు గురి చేస్తుంటారంటూ ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీలలో రైతులు, కూలీల వద్దకు వెళ్లి పనులు, రైతులకు సంబంధించిన పనులను పంచాయతీల్లో చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు గానీ, కూలీలు కానీ ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిప్పుకోకూడదని ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై సమీక్ష నిర్వహించి వారు పంచాయతీలలో ప్రజలకు అందుబాటులో ఉండి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపీవోను ఎంపీడీవో ఆదేశించారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏపీవో సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో రేపే జయహో బీసీ సమావేశం

కలికిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో ఉన్న హేమాంబరాచారి కల్యాణమండపంలో ఈనెల 14వ తేదీ బుధవారం తెదేపా ఆధ్వర్యంలో జయహో బీసీ సమావేశం జరుగుతుందని రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశానికి పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రంగనాథపురంలో వైసీపీకి ఎదురుదెబ్బ

– టీడీపీలో చేరేందుకు పలువురు రంగం సిద్ధం



కలికిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండలంలోని చీకటిపల్లె పంచాయతీ రంగనాథపురంలోని పలువురు వైసీపీ నాయకులు పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేశారు. రంగనాథపురం వైసీపీ నాయకులు చిన్నక్కగారి తేజేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చీకటిపల్లి స్థానిక సర్పంచ్ సోదరుడైన పి.ద్వారకనాథ్‌రెడ్డి, కె.వేణుగోపాల్, పవన్‌లు నగిరిపల్లిలో ఇటీవల పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 14న బుధవారం తమ గ్రామానికి కిశోర్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించి తెదేపా తీర్థం పుచ్చుకోనున్నారు. దీంతో రంగనాథపురంలో తెదేపాకు మరింత బలం చేకూరినట్లయింది. వైసీపీ నాయకులు తెదేపాలో చేరేందుకు చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, చక్రం తిప్పారు. రాబోయే ఎన్నికల్లో చీకటిపల్లె పంచాయతీలో తెదేపాను బలోపేతం చేసి తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా సుధాకర్‌రెడ్డి ఆయన సోదరులు సూరపుకుమార్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డిలు సిద్ధం చేస్తున్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించండి

– ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం సచివాలయాల పరిధిలోని పంచాయతీల మారుమూల గ్రామాల ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని అధికారులను ఎంపీడీవో కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం ఆయన కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, గ్రామీణ వైద్యం, మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఆరా తీసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా ఈనెల 16న జరిగే సర్వసభ్య సమావేశానికి గ్రామీణ ప్రాంతాల సమస్యలపై అవగాహన కలిగి ఉండి పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు.సమావేశంలో ఏవో ఆనంద్‌కుమార్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లైన్‌మెన్‌పై దాడి

కలకడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్తః

మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ జూనియర్ లైన్‌మెన్ మనోహర్ పై దాడిచేసిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారి ఎర్రయ్యగారిపల్లె వద్ద రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్సుఫారం కెపాసిటీ పెంచాలని పీలేరు ఏడీఈ , కలకడ ట్రాన్సుకో ఏఈ ఆదేశం మేరకు విద్యుత్ కాంట్రక్టు కార్మికులతో పనులు చేయడానికి జూనియర్ లైన్‌మెన్ మనోహర్ పనికి ఉపక్రమించాడు. దీంతో గ్రామానికి చెందిన ఎర్రయ్యగారి ఆనంద, రేవూరి మధుసూధన్ ఇరువురు కలిసి లైన్‌మెన్ పై దాడిచేసి బట్టలు చింపి నానా దర్భాషలాడినట్లు ఎస్టీ కులానికి చెందిన తనను కించపరిచినట్లు కలకడ పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు బాధితుడు వాపోయాడు.

## భక్తులతో కిటకిటలాడిన మారెమ్మ ఆలయం

రామసముద్రం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో వెలసిన అమ్మవారికి ఉదయం అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. పంచామృతాభిషేకాలు పూజారి శీనప్ప నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిచండం జరిగింది.

## ఆజాద్‌నగర్‌లో చోరీ...

27గ్రాములు బంగారు, 250 గ్రాముల వెండి,
రూ.21వేలు నగదు అపహరణ
వేలిముద్రలు దొరకకుండా నీళ్లు చల్లిన దొంగలు



పీలేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్తః

పట్టణంలోని ఓ ఇంటిలో దొంగలు పడి బంగారు, వెండి, నగదుతో సహా చోరీకి పాల్పడిన సంఘటన పీలేరు పట్టణంలోని ఆజాద్‌నగర్ (రైల్వేగేటు వీధిలోని అల్లాబక్షు, భార్య బషీరున్, ఆమె కోడలు పిల్లలతో కలిసి ఆదివారం ఇంటిలో కుటుంబ సభ్యులు తమ బంధువుల ఇంటికి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి తాళాలు పగులకొట్టి లోపలికి జొరబడి బీరువాలోని జత చెవికమ్మలు, జుమికీలు 3, ఉంగరాలు, కాళ్ల గజ్జెలతో సహా పాటు 21వేలు డబ్బు ఇంటిపత్రాలతో సహా పాటు రూ.21వేలు నగదు, ఇంటిపత్రాలతో సహా ఆదివారం అర్ధరాత్రి జరిగింది. 27 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యురాలు బషీరున్ తెలిపారు. చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దొంగలు చెయ్యిపెట్టిన చోట అంతా వేలిముద్రలు దొరకకుండా బ్లీచింగ్ నీళ్లతో తడిపేశారన్నారు. పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంలో స్థలం మంజూరుకు వినతి

రాయలసీమ అగ్ని వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు బలరాం



పీలేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్తః

విజయవాడలోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో బాజాపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలంలో అగ్ని వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి సత్రం నిర్మించుకొనుటకు స్థలం మంజూరు జరిపించడంలో చొరవ తీసుకురావాలని, సహాయ సహకారాలు అందించాలని వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో అగ్ని వన్నెకుల క్షత్రియ జాతీయ అధ్యక్షులు నాగడి సాంబశివరావు, రాయలసీమ ప్రాంత అగ్ని వన్నెకులక్షత్రియ సేవా సంఘం కోశాధికారి గోపీకష్ణ, నెల్లూరు శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వరరావు, నెల్లూరు శాఖ యూత్ ఫోర్సు అధ్యక్షులు అనిల్, నాయకులు నరసింహులు, జనార్ధన్,మునీశ్వర తదితరులు పాల్గొన్నారు.

## కార్గో ద్వారా రూ.48కోట్లు ఆదాయం

రాయలసీమ జోన్-4 కార్గో అధికారి హరి



పీలేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్తః

ఆర్టీసీ నడుపుతున్న కార్గో సేవల ద్వారా ఈఏడాది లక్ష్యం రూ.120 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.48కోట్లు ఆర్జించినట్లు రాయలసీమ జోన్-4 ఆర్టీసీ కార్గో అధికారి హరి అన్నారు. సోమవారం ఆయన పీలేరు బస్టాండులోని దుకాణాలు, కార్గో కార్యాలయాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోనే ఆర్టీసీ ఆధ్వర్యంలో కార్గోసేవలు అందుబాటులో ఉందని, ఇతర రాష్ట్రాల రవాణా శాఖ అధికారులు కూడా ఈవిధానంను అమలు చేసేందుకు పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ఏప్రాంతానికైనా సామగ్రిని బుక్‌చేసిన 48 గంటలలో చేరవేయడంలో ఆర్టీసీ కార్గో ప్రథమ స్థానంలో ఉందని ప్రజల సహకారంతో ఏటా కార్గో ఆదాయం పెరుగుతోందన్నారు. ప్రధానంగా తిరుపతి, కడప, కర్నూలు బస్టాండులలో ఆదాయం ఎక్కువగా వస్తుందని ప్రస్తుతం బస్టాండులకే పరిమితమైన కార్గోసేవలను ఇంకా గ్రామీణ ప్రాంతాలకు కూడా తీసుకువచ్చేందుకు ప్రయివేటు ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. మీరు బుక్‌చేసిన వస్తువులపై బుకింగ్ కమిషన్ 15 శాతం గ్రామీణ ఏజెంట్లకు ఇస్తామని వివరించారు. వ్యాపారసంస్థలకు నెలపాటు ఆర్టీసీ బస్సులలో టాప్‌లను కాంట్రాక్టు ఇస్తామని వివరించారు. అధికారి వెంట సీఐ సుబ్బమ్మ,అధికారులు బాబు నాయక్, రెడ్డెప్ప, డీసీ అర్జునరెడ్డి , కార్గో సిబ్బంది ఉన్నారు.

## పరిశుభ్రతకే ప్రభుత్వం ప్రాధాన్యత

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

పరిశుభ్రతకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శానిటైజర్‌చే చేతులను శుభ్రం పరిచే పరికరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపాలిటిలో శానిటైజర్‌చే చేతుల శుభ్రపరిచే యంత్రాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యంకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ప్రతి పరికరాన్ని శుభ్రం చేసి శానిటైజర్ వాటర్ ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి రవి, ఆర్పీలు పాల్గొన్నారు.

## పట్టణంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

– పట్టణ వాసులు అభ్యర్థన

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలో వివిధ మతాలు, కులాలకు చెందిన స్మశాన వాటికలను వసతులు పరంగా అభివృద్ధి చెందేలా రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రభుత్వ అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకునేలా స్మశాన వాటికలు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అన్ని కులాల వారికి సమన్యాయం చేయాలని కోరారు. స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని పలువురు మేధావులు, పట్టణ వాసులు అధికారులను కోరుతున్నారు.

## బిటికళాశాల లెక్చరర్ల జాబితను ఆర్డీఓకు అందజేత

బహుజన యువజన పునిత్



మదనపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రముఖ బిటి కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌కి సంబంధించిన జాబితాను ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేశారని బివైఎస్ నాయకులు పునిత్, ఆర్ఎస్ఎస్ నాయకులు ఉత్తన్నలు సబ్‌కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతవిద్యాశాఖ బిటికాలేజ్‌ను ప్రభుత్వపరంచేస్తున్నట్లుగా జీఓనెంబర్ 29, 2022లో విడుదల చేసిందని ఈ సమయంలో టీచింగ్, అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ సిబ్బంది జాబితాను వారికి పంపాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ మునిరత్నం అర్హత కలిగిన వారికి కాకుండా టీచింగ్‌స్టాఫ్ జాబితాలో అనర్హులను చేర్చారన్నారు. జీతాల కోసం 2024లో ప్రొసిడింగ్స్ ఇచ్చారని పునిత్ అన్నారు. గత 20ఏళ్ళుగా పనిచేస్తున్న ఎస్.క్రిష్ణ, కమలమ్మ, నాగరాజు, అరుణ, లక్ష్మీ నారాయణ, శకుంతల వారిపై వివక్షత చూపుతూ పేర్లు ప్రొసిడింగ్స్‌లో రాకుండా అడ్డుపడ్డారన్నారు. ప్రిన్సిపాల్; ఆర్జేడి వారు ఇచ్చిన జీఓను రద్దు చేసి విద్యార్థులను, పాత రికార్డులను పరిశీలించి అర్హత కలిగిన వారిని జీఓలో చేర్చాలన్నారు. మునిరత్నం లాంటి ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలకైనా సిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులుత్తన్న బివైఎస్ నాయకులు చిరంజీవి, నవీన్, సుధాకర్, శశి, ఆది, మోహన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ ప్రమాదాల నివారణకు రక్షణ గోడ



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండలో మార్చి 8న జరిగే సమీపంలోని మల్లయ్య కొండలో మార్చి 8న జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తుల భద్రత దృష్ట్యా కొండ రహదారిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాదకరమైన మలుపుల వద్ద రక్షణ గోడలు పలు చోట్ల నిర్మించినట్లు మల్లయ్య కొండ ఛైర్మన్ క ఏఆర్ మల్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా కొండపై ఎలాంటి అగ్నిప్రమాదాలు జగరకుండా స్థానిక ఫారెస్టు అధికారులు, అటవీ సంరక్షణ సమితి సభ్యులకు పలు సూచనలు, సలహాలు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే సూచనల మేరకు దేవాదాయ శాఖ కమిటీ సభ్యులతో చర్చించి చర్యలు చేపడతామన్నారు.

## శ్రీరెడ్డి కౌశిక కార్ల కన్సల్టెన్సీ ప్రారంభించిన అమరేష్(రుషి)



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

నూతనంగా శ్రీరెడ్డి కౌశిక కార్ల కన్సల్టెన్సీ షోరూను సోమవారం కడప నగరంలోని మద్రాస్ రోడ్డు పాత బైపాస్ వద్ద కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు కుమారుడు కె.అమరేష్ (రుషి) ప్రారంభించారు. కార్ల షోరూం యజమాని సురేష్‌బాబు మాట్లాడుతూ అన్ని రకాల కంపెనీలకు సంబంధించిన సెకెండ్స్ కార్లు అమ్మడం జరుగుతుందని కేవలం మన ఏపీకి సంబంధించిన కార్లు మాత్రమే అమ్ముతామని తెలిపారు. 2013లో చిన్నచౌకులో మొదటి బ్రాంచ్ ప్రారంభించామని కార్ల అమ్మకంలో 20 సంవత్సరాల అనుభవం ఉందని తెలిపారు. కొనుగోలుదారులకు ఫైనాన్స్ సౌకర్యం కూడా కల్పించబడునని తెలిపారు. కార్యక్రమంలో బంధువులు, మిత్రులు గోపాల్‌రెడ్డి, మణి భూషణ్‌రెడ్డి, శ్రీనివాసులు, శివరాంరెడ్డి, లోకేష్ నాయుడు, రంగయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి

జే.సి.ని కోరిన సిపిఐ నాయకులు




రాజంపేట,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లె మండలంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న భవనాన్ని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మ ద్ ఖాన్‌ను సిపిఐ మండల జిల్లా నాయకులు కోరినట్లు తెలిపారు. సోమవారం ఈమె మండలంలో చేస్తున్న అక్రమ సర్వేలు,సర్వేల కోసం వసూళ్లు చేస్తున్న అధిక మొత్తాలు,లక్షల్లో లంచాలు,ఆమె దళితుల పట్ల,వెనుకబడిన కూలాల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్న అక్రమ తీరుతన్నుల పై సోమవారం జెసికి వినత పత్రం అందజేసి,కలెక్టర్ కార్యాలయం ఎదుట సుమారు 40 మందితో ధర్నా చేపట్టినట్టు తెలిపారు. ఈ విషయమై వారు రాజంపేటలోని ప్రభాతవార్తతో మా ట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఓబులవారి పల్లి మండల సిపిఐ కార్యదర్శి చింతలపూరి నాగమ్మలు ధర్నా అనంతరం రాజంపేటలో ప్రభాతవార్తతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మండల సర్వేయర్ అరాచకాలు,ప్రజలతో వ్యవహరిస్తున్న దురుసు తీరు,సర్వే కోసం చలానాలు కట్టినా,ప్యాకేజీ మొత్తం కోసం ఆమె వ్యవహరిస్తున్న వైనం పట్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా ,ఏసి జెసికి వినతి పత్రం అందజేయడం జరిగదన్నారు. దీంతో జెసి స్పందించి,ఆమె పనితీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు.ఇంతకముందు కూడా రాజంపేట ఏరియాలో సర్వేయర్ గా పనిచేసి సమయంలో నానా వివాదాలకు ఆజ్యం పోసిందని ఈ సర్వేయర్ పై అనేక కం ప్లైంట్లు ఉన్నాయని,తక్షణం ఈమెపై విచారణ జరిపి రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామని,జెసి హామీ ఇచ్చారని తెలిపారు.తక్షణమే సర్వేయర్ పై విచారించి రిపోర్టులు పంపాలని కూడా జెసి ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం జై రామయ్య,రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగల్లి రంగారెడ్డితో పాటు మరికొంతమంది పాల్గొన్నారు.

## కాలగర్భంలో కలిసి పోతున్న మొల్ల ఆనవాళ్లు



బద్వేలు , ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

రామాయణ తొలి తెలుగు కవయి త్రి మొల్ల జన్మస్థలానికి సంబంధించిన ఆనవాళ్ల నానాటికి కాలగర్భంలో కలిసి పోతున్నాయని రాష్ట్రపతి అవార్డు గ్రహీ, మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కడప విశ్రాంత ఉద్యోగుల కార్యాయంలో మొల్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకథకు రమణీయతను అదిద్ద మొల్ల నివసించిన ఇల్లు, ఆమె ఆరాధించిన శ్రీకంఠ మల్లేశ్వర స్వామి స్వామి ఆలయం పూర్తిగా శిథిలమయ్యాయన్నారు. అలాగే ఆమె కూర్చుని రామాయణం రచించిన బండ, పూజించిన రామాలయం, వీటితోపాటు శ్రీకృష్ణ దేవరాయులు నిర్మించిన మహామండపము శిథిలావస్థకు చేరుకున్నాయన్నరు. ఇవన్నటి భావితరాల వారికి గొప్ప సాహితీ సంపద అని కొనియాడారు. ఈ ఆనవాళ్లను పరిరక్షించి భావితరాలకు ఆమె తీపి గుర్తులను అందించడంలో ప్రభుత్వఆలు ఎంతో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అలాగే అన్ని రంగాలలో వెనుకబడిన గోపవరం మండలాన్ని సర్వతో ముఖాభివద్ది చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహా కవయిత్రి మొల్ల సప్త శతాబ్ది ఉత్సవాలు మార్చిలో 7 రోజుల పాటు ప్రారంభం కానున్నయన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాధాక్రిష్ణ, నూనె నగేష్, పుసుపుటి శ్రీనివాసులు, డి.నారాయన; ఎన్.శ్రీనివాసులు, రాయుడు, నాగయ్య తదితరులు ప్రసంగించారు.

## అధికారిపై వెంటనే విచారణ చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు ఎంఈవో సావిత్రమ్మ అవినీతి మీద విచారణ జరిపించాలని ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో స్పందనలో ఫిర్యాదు చేశారు. కడప కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఎంఈవో బత్తల సావిత్రమ్మ డీఈవో నుంచి అనధికారిక ఆదేశాలు తెచ్చుకుని ప్రొద్దుటూరు మండల పరిధిలోని తాళ్లమాపురంలో పనిచేసే మనోహర్‌రెడ్డి అనే ఉపాధ్యాయుడుతో ప్రొద్దుటూరు మండల మరియు మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల బిల్లులు అరియర్ బిల్లులు మెడికల్ బిల్లులు తదితర బిల్లులు చేపిస్తూ ఉపాధ్యాయుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అదే విధంగా ఉపాధ్యాయుల బదిలీల్లోనూ అవకతవకలకు పాల్పడినట్లు వారు ఆరోపించారు. ప్రొద్దుటూరు ఎంఈవో సావిత్రమ్మ మీద విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నగర నాయకులు శ్రీనాథ్, వెంకటేష్, తరుణ్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైకాపా నాయకులకు సవాల్ విసిరిన టీడీపీ నాయకులు



పులివెందుల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః

పులివెందులలోని పాత ఆర్టీసీ బస్టాండు వద్ద తెదేపా ఆందోళన చేయకముందే అంబేద్కర్ విగ్రహం తొలగించడం జరిగిందని వైఎస్ఆర్ సమాధి వద్ద వైకాపా నాయకులు ప్రమాణం చేయగలరా అంటూ జిల్లా తెలుగు యువత నాయకులు అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డిలు సవాల్ విసిరారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు ఆట్లాడుతూ నిన్న పులివెందులలోని పాత ఆర్టీసీ బస్టాండు వద్ద వైఎస్ఆర్ విగ్రహం కాళ్ల వద్ద అంబేద్కర్ విగ్రహం పెట్టడంతో అక్కడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు అవగాహనం జరిగిందని మేము సోషియల్ మీడియా వేదికగా ప్రచారంచేశామన్నారు. అప్పుడు ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తొలగించారన్నారు. కానీ మళ్లీ విషప్రచారం అంటూ సాక్షిలో కథనాలు వేసిన మీరు పులివెందుల టీడీపీ నాయకులు స్పందించకముందే అక్కడ అంబేద్కర్ విగ్రహం తీసేశామని, ఇడుపులపాయలో ఉన్న మీ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి ముందు ఆత్మసాక్షిగా వైకాపా నాయకులు, ఇక్కడి అధికారులు ప్రమాణం చేయగలరా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో దళిత టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అధిక వసూళ్లు.. మీసేవా సెంటర్లు

చిట్వేలి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సకల సేవలను ఒకే చోట పొందేందుకై ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్థలం మీ సేవా కేంద్రం. ఇంత వరకు బాగానే ఉన్నా ప్రభుత్వం ఇర్ణయించిన ధరలకే సేవలు అందించాల్సిన బాధ్యత మీసేవా కేంద్రాలపై ఉన్నప్పటికీ తమ ఇష్టానుసారం వ్యవహరించడం అధిక వసూలుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన రుసుము పట్టికను ప్రదర్శించి తదనుగుణంగా ఫీజును వసూలు చేయాల్సి ఉంది. అయితే చిట్వేలి మండల పరిధిలో ఉన్న పలు చోట్ల మీ సేవా కేంద్రాలలో బాధితులు తాము పొందే సేవల రసీదులో ఓ రకమైన ధర ఉన్నప్పటికీ అదనంగా పైకము ఇవ్వాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆధార్ కార్డు చిన్న పాటి మార్పులకు వంద రూపాయలు వసూలు చేస్తున్నారని తిరిగి కొత్త ఆధార్‌కార్డును ఇచ్చే క్రమంలో అదనంగా మరో వంద తీసుకుంటున్నారని బాధను వ్యక్తం చేస్తున్నారు. గతంలో వయోపరిమితి సడలింపులో సంవత్సరానికి రూ.వెయ్యి చొప్పున ఆర్జించిన ఘనత చిట్వేలిలో కోకొళ్లలు. ఇంత జరుగుతున్నా నిరోధించాల్సిన మండల అభివృద్ధి అధికారి, ఉన్నత స్థాయి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ఏమిటని ప్రజలు వాపోతున్నారు. నిర్ణయించిన ధరలకే అన్ని రకాల సేవలు అందుబాటులో లభించేటట్లు మీ సేవా కేంద్రాల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ




మైదుకూరు రూరల్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

మైదుకూరు మండలంలోని వనిపెంట హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైదుకూరుకు చెందిన నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వనిపెంట గ్రామానికి చెందిన వళ్ళెం.రంగారెడ్డి వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సహాయం అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి,వన్నెం పల్లె ఉపేంద్ర కుమార్,ముడమాల చెన్నకేశవరెడ్డి, అరిగెల వెంకటేష్,ఏ వన్ కృష్ణ,నారాయణరెడ్డి,మీకోసం సేవా సంస్థ విష్ణువర్దన్,వళ్ళెం రంగారెడ్డి,సుమన్ పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## యురేనియం గనిలో తొలి భద్రతా వారోత్సవాలు



పులివెందుల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః

వేముల మండలంలోని తుమ్మలపల్లెయురేనియం గనిని 2008లో ప్రారంభించారు. 16ఏళ్ల తరువాత సోమవారం నుండి ఈనెల 18వ తేదీ వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మలపల్లె మైన్స్ జనరల్ మేనేజరు ఎం.ఎస్.రావు, ఉపాధ్యక్షుడు ఎస్.ఎం.ఎస్.ఎల్.కె.ఆర్.రావులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. గని భద్రతకు సంబంధించిన సమావేశంలో ఏజంట్ కిషోర్ భగత్, గని మేనేజరు శేఖరంబాబు, సెక్యూరిటీ అధికారి చంద్రశేఖర్‌లు ప్రసంగించారు. ఈ భద్రతా వారోత్సవాలను ఉద్దేశించి ఎం.ఎస్.రావు తుమ్మలపల్లె మైన్స్ రెండుసార్లు జాతీయ భద్రతా అవార్డును గెలుచుకున్నందుకు అభినందనలు తెలిపారు. గనుల్లో పనిచేసే వారందరు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. మైన్ సేఫ్టీ వీక్ సందర్భంగా భద్రతను ఎలా పాటించాలో సులభంగా అర్థమయ్యేలా వివిధ విభాగాల ద్వారా నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ఎల్ సీఈవో ఖలీల్, యూసీఐఎల్ అధికారి ఛటర్జీ, శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మైదుకూరు పిబ్రవరి 12, ప్రభాత వార్త :

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని గడ్డంవారిపల్లె గ్రామానికి చెందిన తప్పెట చిన్న సుబ్బిరెడ్డికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి చేతుల మీదుగా 12లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ట్రాక్టరులో నుండి క్రిందపడి నడుములు, కాళ్లు పనిచేయక పోవడంతో ఆసుపత్రి ఖర్చులు భారమై ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి తీసుకురాగ ఆయన ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు.సహాయనిధి నుండి వచ్చిన 12లక్షల చెక్కును చిన్న సుబ్బిరెడ్డికి అందజేశారు.చెక్కును తీసుకున్న సుబ్బిరెడ్డి,అతని భార్య ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెక్కు అందించిన రఘురామిరెడ్డికి,నాగిరెడ్డికి ధన్యవాధాలు తెలియజేశారు. కార్యక్రమంలో మన్నెం రమేష్‌రెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి తదితరులున్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వేంపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వేంపల్లె మండలాధ్యక్షురాలు ఎన్.లక్ష్మిగాయత్రి, మండల కన్వీనరు కె. చంద్ర ఓబుళరెడ్డిలు అన్నారు. వేంపల్లెలోని తమసీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం మండలంలో మూడు సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి శుచికరమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు అవసరమైన కాస్మొటిక్స్, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ అధికారి నాగేంద్రరాజు, వెల్ఫేర్ అధికారి రాజాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## బి.టి.రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

మైదుకూరు మండలం వనిపెంట పంచాయతీ పరిధిలోని పోతిరెడ్డి పల్లె గ్రామంలో బి.టి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి,పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలలో బీటీ రోడ్డు నిర్మాణాలను చేయడమే కాక రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మండలం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై పోలీసు అధికారులు స్పందించాలి

– జిల్లా ఎస్పీ కృష్ణారావు

రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లాలో స్పందన అర్జీల పట్ల పోలీసు అధికారులు సత్వరం స్పందించాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు హాజరై వారి సమస్యలను అర్జీల రూపంలో జిల్లా ఎస్పీకి ఆదేశించారు. 51 ఫిర్యాదులు వచ్చినట్లు తెలియజేశారు. అనంతరం ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను అడిగి తెలుసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు 21 ప్రాజెక్టులు ఎంపిక

– ఇన్‌స్పైర్ మనక్ ప్రాజెక్టుల ప్రదర్శనలో విజేతలు వీరే




రాయచోటి, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :

జిల్లాలోని 30 మండలాల నుండి 245 ప్రాజెక్టులు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇన్‌స్పైర్ మనక్ ప్రాజెక్టుల ప్రదర్శనకు ఉంచారు. వాటిని ఢిల్లీలోని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వచ్చిన ప్రతినిధులు స్వరాజ్ ఫరీదా, శుభ్రత్ కుమార్ బారిక్‌లు పరిశీలించారు. వాటి నుండి రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్‌స్పైర్ మనక్ ప్రాజెక్టుల ప్రదర్శనకు 21 ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఆ ప్రాజెక్టులను ప్రదర్శించి విద్యార్థులు తంబళ్లపల్లి మండలం బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థి కె. రాజశేఖర్ నాయక్, కన్నెమడుగు జిల్లా పరిషత్ హైస్కూల్ వై. కార్తిక, ఏ. సుమంత్, కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ఎస్. రుక్సానా, కలికిరి సైనిక్ స్కూల్ వై. ఎన్ నేహత్ కృష్ణ, ఎస్. షారుక్, మదనపల్లె మండలం జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం సప్తగిరీశ్వర్ రెడ్డి, నోబెల్ ఇంగ్లీష్ మీడియం పి. గౌసియా, పీపుల్ ట్రీ ఇంగ్లీష్ మీడియం ఆర్ఎస్ జోహర అనుమ్, కురబలకోట మండలం తెట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ భరత్‌కుమార్, పిటిఎం మండలం ఉర్దూ స్కూల్ ఎన్. ఫఫీయా, పెద్దమండెం మండలం సిద్దవరం కెజిబివి నాగేశ్వరి, పీలేరు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ హిమవర్ష, కోటపల్లి బాలికల స్కూల్ లిఖిత, కోడూరు మండలం ఆర్ రాచపల్లి జిల్లా పరిషత్ హైస్కూ బిందు, లక్కిరెడ్డిపల్లి మండలం ఏపీ మోడల్ స్కూల్ తరుణ్‌కుమార్, ఓబులవారిపల్లె మండలం చిన్నవరంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విష్ణువర్ధన్, రాజంపేట మండలం శ్రీసాయి విద్యాలయ హైస్కూల్ వెంకటసాయి, రోహిత్, గుండ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఎమ్మెస్ గాయత్రి, రాయచోటి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ ఇందు దుర్గా, సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ పి. అంజలిలు ఉన్నారు. వీరందరూ నెలలో చిత్తూరు నందు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ ప్రాజెక్టు ప్రదర్శనలో పాల్గొనున్నారు.

## న్యాయ పద్ధతిలో సమస్యలు పరిష్కరిస్తాం

– కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

కడప నగర నివాసుల సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరిస్తామని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ అన్నారు. సోమవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందించారు. వచ్చిన 50 అర్జీలను కమిషనర్ పరిశీలించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి పాటుపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఈఈఈలు కరీముల్లా, నారాయణ, డీఈఈ రాజేష్, నరసింహులు, వేణుగోపాల్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, దిల్షాద్, స్వరూప, ఏసీపీ నాగేంద్ర, రెవెన్యూ ఆఫీసర్లు కన్నయ్య, విజయ భాస్కర్ గౌడ్, ఎంహెచ్‌వో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకలకు దాతల సహకారం అభినందనీయం

ఆలయ నిర్వాహకులు పూనిపర్తి అనిల్‌కుమార్‌రాజు



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డ రాజుగారివీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం వేడుకలకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం సంతోషకరమని ఆలయ నిర్వాహకులు పూనిపర్తి అనిల్‌కుమార్‌రాజు పేర్కొన్నారు. ఈ నెల 14వ తేది బుధవారం శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవస్థానం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకులు పట్టణంలోని పలువురు నాయకులకు, జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులకు స్వచ్ఛంద సేవా సంస్థ , ఆర్ఎస్ఎస్, పలువురు వ్యాపారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. స్వామివారి ఉత్సవాలకు గాను జీఎస్ ప్యాలెస్ రమేష్‌బాబు, ఆవుల విజయ్‌కుమార్, డాక్టర్ సత్యశ్రీనివాసరావు, బాసికాల నారాయణ, మాలేపాటి సునీల్‌కుమార్, పెద్ది సుధాకర్, యర్రంరెడ్డి, భూమిరెడ్డి వెంకటేష్, రమణ, నరసింహ, క్రిష్ణారెడ్డి, రవిశంకర్‌తో పాటు పలువురు భక్తులు ఆలయంలో జరగబోయే కార్యక్రమాలకు తమవంతు విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నరసింహ సూపర్ మార్కెట్ నరసింహ, గురు కాఫీ కేఫ్ సుబ్బరాయుడుతో పాటు పలువురికి ఆహ్వాన పత్రికలను అందించారు. ఆలయ ఉత్సవాలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ 14వ తేది జరగబోయే ఉత్సవాలకు హాజరు కావాలని పూనిపర్తి అనిల్‌కుమార్ రాజు కోరారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య కాలువ పనులు



గాలివీడు, ఫిబ్రవరి 12(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని పక్కీరారెడ్డిగారిపల్లె పశువుల సంత సమీపంలో గాలివీడు-కదిరి ప్రధాన రహదారి పక్కన జరుగుతున్న మురుగునీటి కాల్వ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైస్ ఎంపీపీ, మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, రహదారులపై గుంతలు పూడ్చడం తదితర పనులు చేపట్టడం జరుగుతోందని వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది చేత గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్లు శుభ్రం చేయడంతో పాటు మురికినీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

హోమాలలో పాల్గొన్న ప్రత్యేక ఉభయదాతలు : విశేష సంఖ్యలో కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న భక్తులు







బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : 21,22,23

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయ ప్రాంగనంలో శ్రీ దుర్గదేవి సమేత మల్లేశ్వర స్వామి నూతన శివలింగ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఆలయ పూజారీ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనం, మాతృకాపూజ, రక్షకాబంధనం, ఆచార్యాది ఋత్విగరణం, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశ స్థాపన , అగ్ని ప్రతిష్ట, నవగ్రహ హోమం, లక్ష్మి సుదర్శన హోమం, వాస్తు ధన్వంతరి హోమం, లలితా సహస్ర నామంతో పాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజామునుంచే విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించారు. అమ్మవార్లకు వివిధ రకాల ప్రత్యేక పుష్పాలతో, నిమ్మకాయలతో చేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ అభివద్ది కమిటి సభ్యులు ముందస్తుగానే ప్రత్యేక చలువపందిళ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూశారు ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రత్యేక తీర్ధ ప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ హోమాలలో వాకమళ్లనారాయణరెడ్డి ,కొలపర్తి జీవన్‌కుమార్, తుమ్మలపెంట సుధాకర్, తులసి నాగరాజ, పబ్బతి సత్యనారాయణ, బచ్చు సుధాకర్, తోట మధు, పత్తి శ్రీనివాసులు, పరిటాల వెంకటేశ్వర్లు , చప్పరపు సుబ్బారావు, రాజా వెంకటసుబ్బారావు, లక్ష్మిరెడ్డి, వాసవిక్లబ్ అధ్యక్షులు మేధాహల్ భార్గవ్ తో పాటు పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక తీర్ధ ప్రసాదాలను ఆలయ అభివృద్ది కమిటి సభ్యులు, సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి,మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఇరిగేషన్ శాఖ ఏఈఈ ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్లు ఊరిబిండి మనోహర్‌రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డి, సుబ్బరాజ, నాగభూషణం ఏర్పాటు చేశారు.

## ముత్యపు పందిరిపై ఊరేగిన వైకుంఠనాథుడు



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతమై సోమవారం ముత్యపుపందిరిపై మాఢవీధుల్లో ఊరేగారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పుష్పాలంకరణతో పాటు అగమశాస్త్రం అనుసరించి టీటీడీ వవేద పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేదాయలు సమర్పించి మంత్రోచ్చారణలతో మంగళవాయిద్యాలతో బాణతా భజంత్రీలు, గోవింద నామస్మరణలు మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున స్వామి వారికి పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఆలయంలో స్వామి వారి సేవలు భక్తుల సౌకర్యాలు టీటీడీ ఏఈవో గోపినాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

## తనిఖీలో రూ.15లక్షలు నగదు స్వాధీనం



దువ్వూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై సోమవారం ఎడమడక తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో రూ.15 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. బెంగళూరుకు చెందిన జయప్రకాష్ వనపర్తి నుంచి కుప్పంకు కారులో వెళ్తుండగా తనిఖీ కేంద్రం వద్ద తనిఖీ చేయగా రూ.15లక్షలు ఉండడంతో ఎన్నికల నిబంధనల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నగదుకు సరైన ఆధారాలు లేనందున ఈ డబ్బును స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం తిరుపతి ఇన్‌కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించామన్నారు. జిల్లా ఎస్పీ ఎస్సై, సిబ్బందిని ఈ విషయంపై అభినందించారు.

## నిరుద్యోగులను మోసం చేసిన వైకాపా ప్రభుత్వం



వేంపల్లె, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః

మెగా డీఎస్సీ కాకుండా దగా డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా, జబీబుల్లాలు చెప్పారు. సోమవారం వేంపల్లెలో వారు విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా పాలనలో యువకులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ దగా నోటిఫికేషన్‌గా ఉందన్నారు. డీఎస్సీ అంటూ వైకాపా ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఊరించి 6100 పోస్టులతో డీఎస్సీ విడుదల చేసిందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. నాలుగున్నరేళ్లలో 4709 ప్రభుత్వ పాఠశాలల రద్దు, 25వేల ఉపాధ్యాయ పోస్టులు గాలికి వదిలేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల పూర్తి పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 117 జీవను కూడా రద్దు చేయాలని కోరారు. మెగా డీఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేస్తారని ఎంతో నమ్మకంతో ఉన్న నిరుద్యోగుల ఆశలు అడియాశలయ్యాయన్నారు. రాష్ట్రంలో 10లక్షలకుపైగా నిరుద్యోగులు బిఇడి, టిటిసి కోర్సులు పూర్తి చేసి కోచింగ్ తీసుకున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని లోకేష్ చెప్పారన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం

కడప లీగల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

జాతీయ లోక్ అదాలత్ వచ్చే నెల 9వ తేదీ జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ముందస్తు నేషనల్ లోక్ అదాలత్ మీటింగ్ ఎంఈఓపీ అడ్వకేట్లతో, సివిల్ అడ్వకేట్లతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ కేసుల్లో రాజీ అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. మరింత సమాచారం కోసం 08562258622, 244622 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం




బద్వేలు రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

పట్టణంలోని విద్యుత్ సబ్‌డివిజన్ వద్ద యూనియన్ ఏపీయూఈఈయూ యూనియన్ సభ్యులు 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బద్వేలు సబ్ డివిజన్ కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని స్థాపించారు. అనంతరం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు యం.వి.రమణ, మాట్లాడుతూ జిల్లాస్థాయిలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, కార్మికులకు అండగా ఉండగా సమాజంలో సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుంటుందన్నారు. విద్యుత్ సిబ్బందికి అండగా ఉంటుందన్నారు. అలాగే రాబోయే రోజులలోను మరిన్ని కార్యక్రమాల చేపట్టనుందని వరించారు. కార్యక్రమంలో డిస్కమ్ సలహాదారులు ప్రభుదాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు క్రిష్ణమూర్తి, ప్రాంతీయ అధ్యక్షులు బర్నబాస్, కార్యదర్శి పురుషోం, డివిజన్ అధ్యక్షులు వీరకేశవరెడ్డి, కార్యదర్శి సుభాష్ చంద్ర, బద్వేలు, పోరుమామిళ్ల, మైదుకూరు యూనియన్ సభ్యులు బాబు, గురు ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్, జయరామిరెడ్డి, సునీల్, మల్లికార్జున, రమణారెడ్డి, నాగసుబ్బారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

– మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి



రామాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండలంలో రైతులు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించి పంపాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన రైతుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారు అరవింద్ కిశోర్‌ను కోరారు. రైతులు ముఖ్యంగా అడంగల్ వన్‌బీ భూమి కొలతలు తదితర అంశాలపై వస్తారని వారిని ఎక్కువ రోజులు ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా వారి పనులు జరిపి పంపించాలని ఆయన కోరారు. ప్రజలను ఆఫీసుల చుట్టూ తిరుగకూడదనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అధికారులు ప్రజల పనులు చేయకుండా వేధిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. తహసీల్దారు అరవింద్ కిశోర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లె, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామాంజులు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం తనిఖీ

దువ్వూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్నపుసాత్రపుపల్లె రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్‌నిధికి సంబంధించి ఈకేవైసీ చేయాల్సి ఉందని వాటిని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా జొన్నపంట సాగు చేసుకొని ఈ క్రాప్‌లో నమోదు అయి ఉంటే వాటికి సంబంధించిన జొన్నలను ప్రభుత్వం రూ.3180తో కొనుగోలు చేస్తుందన్నారు. ముందుగా జొన్నలను పరిశీలించుకోవాలని అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించాలన్నారు. ఈ సౌకర్యాన్ని జొన్న రైతులు వినియోగించుకోవాలన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న టీడీపీ యువనేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, ఫిబ్రవరి 12(ప్రభాతవార్త):



మండలంలోని దిగువగొట్టివీడు గ్రామం దిన్నెమీదపల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం నిర్వహిస్తున్న సందర్భంగా రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి రూ.5,116 సదింపులు చదివించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామస్తులతో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.